4న జిల్లాకు హైకోర్టు న్యాయమూర్తి రాక

ఆసిఫాబాద్ టౌన్,ఫిబ్రవరి 2: ఈ నెల 4న జిల్లాకు హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద రానున్నారని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4న ఉదయం 9 గంటలకు జిల్లాలోని కలెక్టరేట్ భవన సముదాయంలో మెగా వైద్య శిబిరం, మెగా న్యాయ అవగాహన శిబిరాలను ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లా అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా అంజయ్య

బాధ్యతలు స్వీకరిస్తున్న కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి2 : నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన ఆసిఫాబాద్‌కు మున్సిపల్ కమిషనర్‌గా కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న డీపీవో ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి ఉమర్ హుస్సేన్ నుంచి కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

వీడియో గ్రాఫర్ల చేయూత

సాయికి ఆర్థికసాయం అందిస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 2 పట్టణంలోని ఓల్డ్ కాలనీకి చెందిన సాయి వీడియో గ్రాఫర్ ఇటీవల మంచి ర్యాల నుంచి కాగజ్‌నగర్‌కు వస్తున్న క్రమంలో బైక్ ఢీ కొనడంతో తీవ్ర గాయాల య్యాయి. గాయపడ్డ సాయి కుటుంబానికి కాగజ్‌నగర్ ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు తమ వంతుగా శుక్రవారం సాయికి రూ.23 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

గ్రామపంచాయతీల్లో ప్రత్యేకపాలన

- ముగిసిన సర్పంచ్‌ల పదవీకాలం
- బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. గత నెలలో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లకుండా ప్రత్యేకాధికారులకు బాధ్యతలను అప్పగించింది. దీంతో జిల్లా ఉన్న తాధికారులు అన్ని మండలాల్లోని గ్రామాలకు ప్రత్యేకాధికారులను కేటాయించగా శుక్రవారం వారు బాధ్యతలు స్వీకరించారు.

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 2 : మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను కేటాయించారు. ఇదిలా ఉండగా శుక్రవారం మండలకేంద్రంలోని సిర్పూర్(టీ) మేజర్ గ్రామపంచాయతీలో ప్రత్యేకాధికారిగా డిఎల్‌పీవో పీ.సురేశ్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఈవో కృష్ణమూర్తి, మండల కో-ఆప్షన్ సభ్యుడు కీజర్‌హుస్సేన్, మాజీ వార్డుసభ్యులు ఉన్నారు.

● దహెగాం మండలంలో..

దహెగాం, ఫిబ్రవరి2 : సర్పంచ్‌ల పదవీకాలం గురువారంతో ముగియగా శుక్రవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఇట్యాల, బోర్లకుంట, కోత్మీర్(ఇనోస్ ఆర్‌డబ్ల్యూ జేఈ), పెసర్‌కుంట, కమ్మర్‌పల్లి(లలిత, డీటీ), లగ్గాం, కొంచవెల్లి,పీపీరావుకాలని(కవిత,తహసీల్దార్) , బీబ్రా, హత్తిని, ఒడ్డుగూడ(శ్రావణ్‌కుమార్, పశువైద్యులు), దిగడ, రాంపూర్, మొట్లగూడ (గోపిచంద్,మిషన్ భగీరథ), గివివెల్లి, ఖీర్జ, బామ్మన్‌నగర్(వంశీకృష్ణ,ఏవో), ఐనం, కల్వాడ,చౌక(రాజేశ్వర్‌గౌడ్,ఎంపీడీవో), చిన్న రాస్పల్లి, గెర్రె, చంద్రపల్లి(ఆత్మరామ్, ఏఈ, పీఆర్),దహెగాం(విజయ్‌కుమార్,మత్స్య శాఖ) వీరు 24 పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

● సిర్పూర్(యు) మండలంలో..

సిర్పూర్(యు) ఫిబ్రవరి 2 : మండలంలోని మహాగాంవ్, పాములవాడ గ్రామ పంచాయతీలో తహసీల్దార్ ఎస్ రమేశ్ ప్రత్యేక అధికారిగా బుర్నూర్, రాఘాపూర్ మధుసూదన్ ఎంపీడీవో, నెట్నూర్, బాండేర్ ధర్మెందర్, కొహినూర్,సెట్టిహడ్పునూర్ జి నరేశ్, బాబ్జి పేట్,పవర్‌గూడ గుర్రం అనంద్‌రావ్, సిర్పూర్-యు కే వెంకటపతి, పుల్లర,సీతాగొంది,క్రిష్ణ తేజ,పంగిడి కుడ్మెత సుధాకర్ ఎంఈవో, దన్నోర మడవి చిత్రు, బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో తెలిపారు.

● లింగాపూర్ మండలంలో..

లింగాపూర్, ఫిబ్రవరి 2: మండలంలో ని మొత్తం 14 గ్రామ పంచాయతీల్లో గ్రామ పరిపాలన కోసం ప్రత్యేక అధికా రులు బాధ్యతలు స్వీకరించారు. ఇందులో మోతిపటార్, పిట్టగూడ, గుమ్నూర్ బి జాడి జోగయ్య, డీప్యూటీ తహసీల్దార్, చోర్‌పల్లి, జాముల్ దార, ఎల్లాపట్టర్, జేఆర్ ప్రసాద్ ఎంపీడీవో, లింగాపూర్ సురేశ్, చిన్న దంపూర్, కీమనాయక్‌తండా,లొద్దిగూడ, పిక్ల తండా ఉమార్ షరీఫ్, కంచన్‌పల్లి, కొత్తపల్లి, మామిడ్‌పల్లి బుద రాజేందర్‌లు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించారని ఎంపీడీవో జేఆర్ ప్రసాద్ తెలిపారు.

● కౌటాల మండలంలో..

ముత్తంపేట ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ

కౌటాల, ఫిబ్రవరి 2: మండలంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. మండలంలో మొత్తం 20 గ్రామ పంచాయతీలు ఉండగా ఏడుగురు ప్రత్యేక అధికారులను ఉన్నతాధికారులు నియమించారు. అందులో కౌటాలకు డీఆర్‌డీఓ ఎం సురేందర్, ముత్తంపేట, కనికి, శిర్షా గ్రామాలకు ఎంపీడీవో అబ్దుల్ నస్రుల్ల ఖాన్, తుమ్మిహట్టి, గుండాయిపేట, విర్దండి, తాటిపల్లి గ్రామాలకు నాయబ్ తహసీల్దార్ బి రవీందర్, పార్డీ, సాండ్‌గాం, వీరవెల్లి గ్రామాలకు ఎంఇవో సోమయ్య, తలోడి, నాగెపల్లి, బాలెపల్లి గ్రామాలకు ఎంపిఓ కె మౌనిక, గుడ్ల బోరి, మొగడ్‌దగడ్, తాటినగర్ గ్రామాలకు తహసీల్దార్ కె శ్రీపాల్ రెడ్డి, బోదంపల్లి, కనికి, గురుడుపేట గ్రామాలకు మండల వ్యవసాయాధికారి పి రాజేశ్‌లను గ్రామ ప్రత్యేక అధికారులుగా నియమించారు. శుక్రవారం తహసీల్దార్ కె శ్రీపాల్ రెడ్డి సెలవుపై వెళ్లగా, నాయబ్ తహసీల్దార్ రవీందర్ ఎన్నికల నియమావలి సమావేశం నిర్మల్‌లో ఉన్నందున అక్కడకు వెళ్లగా, డీఆర్‌డీవో సురేందర్ ముఖ్యమంత్రి సమావేశం ఇంద్రవెల్లిలో ఉన్నందున దానికి వెళ్లారు. వారి స్థానంలో ఎంపీడీవో, ఎంఈవో, ఎంపీవోలు వారి గ్రామాల బాధ్యతలను స్వీకరించారు. ప్రత్యేక అధికారులలగా బాధ్యతలు తీసుకున్న అధికారులకు ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సిర్పూర్(టీ) జీపీలో ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డీఎల్‌పీవో సురేశ్ బాబు

దహెగాం: కల్వాడ జీపీలో బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్

● నర్సరీలపై దృష్టి పెట్టాలి

తిర్యాణి,ఫిబ్రవరి 2: నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీటీడీవో,తిర్యాణి జీపీ ప్రత్యేక అధికారిణి రమాదేవి ఈజీఎస్,జీపీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం తిర్యాణి గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారిణిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మండలకేంద్రంలోని పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించారు. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీపీ కా ర్యాలయ ప్రత్యేక భవనంలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని సైతం పరిశీలించారు. ప్రజలందరూ ఈ పరిశుభ్రమైన నీటిని ఉచితంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి అం జయ్య ,పంచాయతీ సిబ్బంది తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

● రెబ్బెన మండలంలో..

రెబ్బెన, ఫిబ్రవరి 2: మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు నియమింపబడిన ప్రత్యేకాధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించగా గ్రామ పంచాయతీ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలి పారు. రెబ్బెన గ్రామ పంచాయతీకి మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్, గోలేటి, ఇంది రానగర్, కొండపల్లి గ్రామ పంచాయతీలకు ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్, కిష్టాపూర్, జక్కులపల్లి, ఖైర్‌గూడ, నారాయణపూర్ గ్రామ పంచాయతీలకు తహసీల్దార్ సమీర్, ఖైర్‌గాం, నవేగాం, వంకులం, రాంపూర్ గ్రా మ పంచాయతీలకు ఎంపీవో అంజాద్‌పాషా, కొమురవెల్లి, పాసిగాం, గంగాపూర్ గ్రామ పంచాయతీలకు ఏవో మంజుల, ధర్మారం, నంబాల, రాజారం గ్రామ పంచాయతీలకు అసిస్టెంట్ ఇంజినీర్ ఎండీ గౌస్ మొయి నుద్దీన్‌ఖాద్రీ, పులికుంట, రోళ్లపహాడ్, తక్కలపల్లి జీపీలకు ఏఈఈ ఇరిగేషన్ షేక్ జానీ, లక్ష్మీపూర్, మదా వా యిగూడ,తుంగెడ గ్రామ పంచాయతీలకు డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి లు స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలు స్వీకరించారు.

● చింతలమానేపల్లి మండలంలో..

చింతలమానేపల్లి మండల 19 గ్రామాల ప్రత్యేకాధికారులు వీరే కుటుంబరావు ఏడీడీఏ. డీఆర్‌డీఓ (డిఆర్‌డీఏ), కె.సుధాకర్ రెడ్డి - ఎంపీఓ (పంచాయతీరాజ్), నాగరాజు గౌడ్ , తహసీల్దార్ (రెవెన్యూ), ఎండీ మ స్కుర్ అలీ - డిప్యూటీ తహసీల్దార (రెవెన్యూ) ఉదయ్ వీఆర్ - ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్) ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

● పెంచికల్‌పేట్ మండలంలో..

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 2: మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను గ్రామపంచాయతీలకు కేటాయించింది. శుక్రవారం దరొగపల్లి, పెంచికల్ పేట్,అగర్‌గూడ గ్రామపంచాయతీల్లో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ మనోహర్, బొంబాయి గూడ, కమ్మర్గాం, మొర్లిగూడ గ్రామపంచాయతీలో ఎంపీడీవో గంగా సింగ్, ఎల్కపల్లిలో జీపీ డిప్యూటీ ఇంజినీర్ రాంమోహన్ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్నారు.

● బెజ్జూర్ మండలంలో..

బెజ్జూర్, ఫిబ్రవరి 2 : మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ప్రత్యేకఅధికారులు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఉద్యావన అధికారి వెంకటేశ్‌కు బెజ్జూర్ మండల కేంద్ర జీపీ, తహసీల్దారు భూమేశ్వర్‌కు పెద్దపిద్దా పూర్, కుశ్నపల్లి జీపీలు, ఎంపీడీవో మాధవికి రెబ్బెన, తుమ్మలగూడ, కుంటలమానేపల్లి, ఏవో రాజుల నాయకుడికి లంబాడిగూడ, మర్తిడి, ఆర్‌డబ్ల్యూ ఏఈ అభిలాశ్‌కు బారెగూడ, పోతెపల్లి, ముంజంపల్లి, డీటీ భీమ్లా నాయక్‌కు తలాయి, పాపన్‌పేట, సులుగుపల్లి, పంచాయత్ రాజ్ ఏఈ మక్బుల్‌కు కుకుడ, అంబాగట్, కాటెపల్లి, ఎంపీవో రమేశ్‌రెడ్డికి మొగవెల్లి, సోమిని, సుస్మీర్, అందుగులగూడ జీపీల్లో అధికారులు బాధ్యతలు స్వీకరించారు.

పూలే దంపతుల ఆశయ సాధనకే
సత్యశోధక వివాహాలు

పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్న పెట్కులే సుకుమార్

- మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే

కెరమెరి, ఫిబ్రవరి 2: మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల ఆశయ సాధన కోసమే సత్యశోధక వివాహాలు నిర్వహిస్తున్నామని మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. శుక్రవారం మండలంలోని బారెమోడి రోడ్డు పక్కన జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి సత్యశోధక వివాహ పద్ధతి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మాలి కులస్తులతో పాటు బహుజన కులాలన్నీ మహాత్మా జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే దంపతులు స్థాపించిన సత్యశోధక సమాజ నియమాల కనుగుణంగా వివాహాలు జరుపుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. పూలే ఆశయ సాధనతో పాటు మాలీలకు రావాల్సిన సామాజిక న్యాయం ఎస్టీ హోదా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం మండలాధ్యక్షుడు, నాయకులు కావుడే తులసీరాం, కావుడే శ్యాంరావు, మనోహర్, శ్రావ ణ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

● సత్యశోధక్ సినిమాను ఆదరించండి

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి2: మహాత్మా జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే దంపతుల జీవిత చరిత్ర ఆధారంగా చిత్రీకరించిన సత్యశోధక్ మరాఠి సినిమాను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలీ కులస్తులతో పాటు బహుజన వాదులంతా తప్పకుండా తిలకించి ఆదరించాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేటకులే పిలుపునిచ్చారు.

తాగునీటి కేంద్రం ప్రారంభం

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 2 : మండల కేంద్రంలోని సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ కోర్టులో శుక్రవారం జిల్లా న్యాయ మూర్తి ఎంవీ రమేశ్ తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. మెజిస్ట్రేట్ చాంబర్, కోర్టు హాల్, పరిసరాలను పరిశీలించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సిర్పూర్(టీ) జూనియర్ సివి ల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ ఉల్లం, సూపరింటెండెంట్ గులాబ్, సిర్పూర్(టీ) బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్, న్యాయవాదులు గంట కల్యాణ్, దయరాజ్‌సింగ్, రయీస్ అహ్మద్, సిర్పూర్(టీ) ఎస్ఐ రమేశ్, సివిల్ కోర్టు సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో తాగునీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా న్యాయమూర్తి ఎంవీ రమేశ్

సమ్మె నోటీసు అందజేత

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 2: నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న ఆల్ క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దివాకర్, బోగే ఉపేందర్‌ల ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి తుకారాం భట్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పని చేస్తున్న అన్ని రకాల క్యాడర్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్‌హెచ్‌ఎం కార్మికుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ షకీల్, కార్యదర్శి శ్రీదేవి, అనూష, రజిత, రజిని, ముస్తక్, మాయ, గంగుబాయ్, వెంకటేశ్, చంద్రకళ, లింగమ్మ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రెబ్బెన, ఫిబ్రవరి 2 : మైనింగ్ నిబంధనలు అతిక్రమించి తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని భూగర్భ గనుల శాఖ ఏడీ నాగరాజు హెచ్చరించారు. మండలంలోని రాళ్లపేట, రాంపూర్ గ్రామ శివారులలో సుద్ద క్వారీలను శుక్రవారం తనిఖీలు నిర్వహించి కొలతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ మైనింగ్ పనుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, తవ్వకాలు చేపట్టిన ప్రాంతంలో ఏర్పడిన గోతులు, గుంతల లేకుండా చర్యలు తీసుకోవాలని, తవ్వకాలు పూర్తి అయితే అక్కడ చదును చేసి మొక్కలు నాటాలని సూచించారు. లీజు సమయంలో సర్కారు సూచించిన నిబంధనలు పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏడీ వెంట ఆర్ఐ చంద్రకళ, సర్వేయర్ వీరభద్రం లు ఉన్నారు.

మహిళలకు రక్షణగా ఉంటాం

ఆసిఫాబాద్ టౌన్,ఫిబ్రవరి 2: మహిళలకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని ఆసిఫాబాద్ షీ టీం ఇన్‌చార్జి సునీత అన్నారు. జిల్లా కేంద్రంలోని వాసవీ విద్యా మందిర్‌లో బాలికలకు షీ టీం తరపున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థినులు, మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురైనట్లయితే షీటీం ను సంప్రదించాలని సూచించారు. అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని, లేదా షీ టీం ఆసిఫాబాద్ 8712670564కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేశ్వర్, షీటీం సభ్యులు, శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 2 : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం ప్రారంభమైన పరీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నైతం శంకర్ ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది శారద, మల్లీశ్వరిలతో కలిసి జిల్లా కేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకుల కళాశాలను సందర్శించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో రోజు జిల్లాలో పరీక్ష కోసం 11 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం సెషన్‌లో 1,147 మందికి గాను 1,053 మంది విద్యార్థులు హాజరయ్యారని, మధ్యాహ్నం సెషన్‌లో 909 మందికి గానూ 870 మంది హాజరయ్యారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్, ఎక్స్టర్నల్ రహీమ్, అధ్యాపకులు సాయినాథ్, సత్యనారాయణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ విధులకు హాజరు కావాలి

రెబ్బెన, ఫిబ్రవరి 2: సింగరేణిలో విధులు నిర్వహించే ఉద్యోగులు ప్రతి రోజు విధులకు హాజరు అయితే కుటుంబంతో పాటు సంస్థ కూడా ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్‌లో శుక్రవారం సాయంత్రం గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉద్యోగులు ప్రతినిత్యం విధులకు హాజరైతే సంస్థ కన్న వారి కుటుంబానికి ఎక్కువ ప్రయోజనం చేకురుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు ఆసుపత్రులకు వెళ్లి వైద్యుల సూచన మేరకు మంచి పోషకాహారం తీసుకొని టైం ప్రకారం మందులు వేసుకొని విధులకు హాజరు కావాలని కోరారు. సీనియర్ పీవో ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ శ్రీలేఖలు ఉన్నారు.

జాతరను విజయవంతం చేయాలి

తిర్యాణి, ఫిబ్రవరి 2: మండలంలోని గడలపల్లి పంచాయతీ పరిధిలోని పావనమడుగు పుణ్యక్షేత్రం వద్ద ఈనెల 5,67 తేదీల్లో నిర్వహించనున్న జాతర, శ్రీ పహండి కుపర్ లింగో పూజా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని రాజ్‌గోండు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు,కార్యనిర్వాహణ కమిటీ చైర్మన్ మడావి గుణవంతరావు కోరారు. ఈ కార్యక్రమాలకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో పాటు జిల్లా ఉన్నతాధికారులు హాజరు కానున్నారని, జిల్లాలోని ప్రజలందరూ అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 2 : పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని సీఐ శంకరయ్య పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ నుంచి బదిలీపై వచ్చి శుక్రవారం కా గజ్‌నగర్ పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు అంటే ప్రజలకు భయం అవసరం లేదని, నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నిరంతరం బాధితుల పక్షాన నిలుస్తామని తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. నేరాలు అదుపు చేయడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 2 పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని జాతీయ హరితదళం కోఆర్డినేటర్ విద్యాసాగర్ అన్నారు. మూడు రోజుల పాటు సర్‌సిల్క్ ప్రాథమిక పాఠశాలలో నేచురల్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు జాతి ఎదుర్కొంటున్న సమస్యల్లో పర్యావరణ సమస్య మొట్ట మొదటిదన్నారు. విద్యార్థుల్లో పర్యావరణం పట్ల స్పృహని కల్పించినప్పుడు ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించేందుకు నేచురల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 8 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు జాతీయ హరితదళం ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 3వ తేదీ వరకు ఈ క్యాంపు కొనసాగుతుందన్నారు. మొదటి రోజు కృత్రిమ ప్లాంటేషన్స్, వివిధ జీవకోటి గురించి అవగాహన, రెండో రోజు వన్యప్రాణులు, సహజ అటవీ సంపదపైన, మూడో రోజు పక్షుల పరిశీలనతో పాటు సమీక్ష ఉంటుందని వివరించారు. ఈ క్యాంపులో జిల్లా నుంచి ఎంపిక చేసిన 50 మంది విద్యార్థులు, ఐదుగురు గ్రీన్ టీచర్లు, ఐదుగురు ప్రధానోపాధ్యాయులు, ఈ కార్యక్రమ కోఆర్డినేటర్‌గా జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు రేంజ్ అధికారి రమాదేవి, డిప్యూటీ రేంజ్ అధికారి రమా, శశిధర్, జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి ఉదయబాబు, నోడల్ అధికారి దేవాజీ, ప్రధానోపాధ్యాయులు పి.శ్రీలత, వరలక్ష్మి, అనురాధ, ప్రమీల, రమాదేవి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ ఆబిద్ అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

పాలకవర్గసభ్యులను సన్మానిస్తున్న ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 2: గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగియడంతో శుక్రవారం మండలంలోని చిలాటిగూడ గ్రామ సర్పంచ్ మహేశ్, వార్డుసభ్యులను ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక వర్గ సభ్యులుగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

● రెబ్బెన మండలంలో..

రెబ్బెన, ఫిబ్రవరి 2: నవేగాం జీపీలో శుక్రవారం తాజా మాజీ సర్పంచ్ వడ్డె మాధవి ని సిబ్బం ది పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు తనకు సహకరించిన గ్రామ పంచాయతీ అధికారులకు, సిబ్బందికి గ్రామస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతు న్నట్లు పేర్కొన్నారు. అందరి సహకా రంతో గ్రామ పంచాయతీని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేసి ఉత్తమ సర్పంచ్ అవా ర్డు సైతం అందుకున్నట్లు తెలి పారు. భవిష్యత్తులో కూడా అందరి ఆదర అభి మానాలు ఇలాగే ఉండాలని ఆమె కోరారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 2 : నూతన మున్సిపల్ పరిధిలో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తిక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో సులభ్ కాంప్లెక్స్ మంజూరు చేయాలని, కూరగాయల మార్కెట్ పరిధిలో నిర్మించిన నూతన కాంప్లెక్స్‌ను ప్రారంభించాలని కోరుతూ ఆసిఫాబాద్ నూతన మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్ అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయితీ ను మున్సిపాలిటీగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంలో మునిసిపల్ పరిధిలో సులభ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రానికి వివిధ పనుల రీత్యా ప్రజలు వస్తూ ఉంటారని కానీ వారికి జిల్లా కేంద్రంలో సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూరగాయల మార్కెట్ పరిధిలో కొత్తగా నిర్మించిన కాంప్లెక్స్‌ను నేటి వరకు కూడా ప్రారంభించలేదన్నారు. కనీసం నూతన మునిసిపాలిటీలోనైన ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. సీపీఎం నాయకులు ప్గాన్నారు.

ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

ఉచిత శిక్షణను సద్వినియోగించుకోవాలి

- బెల్లంపల్లి ఏరియా సేవా సమితి ఉపాధ్యక్షురాలు నళినీ నరేందర్

రెబ్బెన, ఫిబ్రవరి 2: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా అందించే స్వయం ఉపాధి శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని బెల్లంపల్లి ఏరియా సేవా సమితి ఉపాధ్యక్షురాలు నళినీ నరేందర్ స్పష్టం చేశారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో శుక్రవారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ శిక్షణ తరగతులకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత ప్రాంతాల వారికి కూడా పెద్దపీట వేస్తామన్నారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు స్వయం ఉపాధి కోర్సులైన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, జూట్ బ్యాగ్‌ల తయారీ, బ్యూటీషియన్, డ్రైవింగ్ శిక్షణలు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్‌లో బ్యూటీషియన్ కోర్సుకు మంచి డిమాండ్ ఉందని దానిని నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు బయ్యు మొగిలి, సీనియర్ పీవో ప్రశాంత్, సేవా కోఆర్డినేటర్ కొండ అంజయ్య, సీనియర్ సేవా సమితి సభ్యులు సోల్లు లక్ష్మి, శంకరమ్మ లతో పాటు పలువురు ఉన్నారు.

శిక్షణ తరగతులకు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభిస్తున్న నళినీనరేందర్

బ్యూటీషియన్ కోర్సులో నళినీనరేందర్‌కు మేకప్ వేస్తున్న శిక్షకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

తెలుగులో ఉచిత ఖుర్‌ఆన్ కొరకు ఫోన్ చేయండి 1800 572 3000 సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679 నిర్మల్: 91827 77671, 91827 77677